

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
గురువారం 5 జూన్ 2025 పేజీలు 8

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో
# సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

**- వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** అధికారుల పనితీరును, వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ అకస్మికంగాతనిఖీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బుధవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కోడేరు మండలం పరిధిలోని పస్పుల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని కలెక్టర్ ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్‌లు అందుబాటులో ఉండాలని వర్షానికి వడ్లు తడిచిపోకుండా కప్పి ఉంచాలని కలెక్టర్ సూచించారు లారీల కొరత లేకుండా చూసుకోవాలని, తేమ శాతం 17 వరకు ఉన్నా వెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు



తరలించాలని ఆదేశించారు, వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు పడేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం నుండి వరి ధాన్యం తరలించే లారీ డ్రైవర్ తో కలెక్టర్ మాట్లాడారు. రోజుకు ఎంత ధాన్యం మిల్లులకు తరలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సమయం వృధా చేయకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలకు వెళ్లే ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తికావస్తుందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో ఇందిరమ్మ నమూనా ఇల్లు దగ్గర మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అందజేశారు .సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని ఇప్పుడు ఉన్న ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోరుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఇండ్లు నిజమైన పేదవారికి అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే లబ్ధిదారులు ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం నిర్మించుకోవాలని సూచించారు .కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి ,మాజీ ఎంపీపీ తిప్పర్తి నరసింహారెడ్డి ,మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో బాలుడి మృతి

**- రోడ్డు పై నిర్లక్ష్యంగా ఎర్త్ వైర్**
**- సైకిల్ తొక్కుతూ కింద పడి బాలుడి మృతి**





**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి అభం శుభం తెలియని నిండు ప్రాణం బలైపోయిన సంఘటన బుధవారం పట్టణంలో అందరి హృదయాలను కలచివేసింది. నిన్నటి వరకు వేసవి సెలవుల కారణంగా పుణ్య క్షేత్రాలకు వెళ్ళి ఆనందంగా గడిపిన క్షణాలను మరిచిపోక ముందే కరెంట్ షాక్ రూపంలో యమధర్మ రాజు ఎనిమిదేళ్ల బాలుడికి వందేళ్లు నిండేలా చేశాడు. వివరాల్లోకి వెళ్తే... జడ్చర్ల పట్టణంలోని సరస్వతి నగర్ కాలనీలో నివాసముంటున్న బొక్క రాఘవేందర్ కు ఇద్దరు కుమారులు ఉన్నారు. నిన్న మొన్నటి వరకు కుటుంబసభ్యులతో కలిసి వారు మంత్రాలయంతో పాటు ఇతర దేవస్థానాలకు వెళ్ళి దర్శనం చేసుకొని మంగళ వారం రాత్రి ఇంటికి వచ్చారు. బుధవారం ఉదయం 9గంటలకు రాఘవేందర్ చిన్న కొడుకు శ్రేయాన్ (8) దోస్తులాతో ఆడుకునేందుకు సైకిల్ తీసుకొని బయటికి వెళ్ళాడు. కాలనీలో నీ పార్క్ సమీపంలో గల ట్రాన్స్ ఫార్మర్ దగ్గరకు రాగానే సైకిల్ జారి కింద పడడంతో రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ రాడ్డు కు కాలు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు గుర్తించి పిల్లాడిని పైకి లేపేందుకు వెళ్లగా వారికి షాక్ తగలడంతో జాగ్రత్త గా బాలుడిని అక్కడి నుంచి తీసి ఆసుపత్రికి

మిగతా 2లో

## గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణపై
# ముందుగానే ప్రచారం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** వనపర్తి మండలం అంకూర్ గ్రామం లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించారు. రెవెన్యూ సదస్సులో పెట్టిన భూ రికార్డులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫారాలు ఒక రోజు ముందుగానే పంచార లేదా, గ్రామంలో రెవెన్యు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని టామ్ టామ్ చేశారా అని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్న రెవిన్యూ సదస్సుల పై ప్రజలకు ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అక్కడే పరిష్కరించదగిన వాటిని రెవెన్యూ సదస్సులోనే



పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. నోటీస్ ఇవ్వాల్సిన వాటికి వెంటనే నోటీస్‌లు జారీ చేసి గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని చౌకధర దుకాణాల్లో బియ్యం రికార్డులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలంలోని అంకూర్ గ్రామపంచాయతీ లోనీ చౌక ధర దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చౌకధర దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చోట జరగకుండా ఆన్లైన్ రికార్డుతో పాటు స్టాక్ రిజిస్టర్, ఇతర రికార్డులు తప్పనిసరిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. బియ్యం ఇచ్చిన రసీదులను లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. సన్న బియ్యం లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సన్న బియ్యం బాగుందా? ఇదే బియ్యం తింటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. చౌక ధర దుకాణాల్లో ఇస్తున్న సన్న బియ్యం బాగుందని దీనినే తింటున్నామని లబ్ధిదారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, పంచాయత్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో బాలుడి మృతి

(మొదటి పేజీ తరువాయి)

తరలించగా అప్పటికే మరణించినట్లు తెలపడంతో బోరున విలపిస్తూ తిరిగి ఇంటికి తీసుకోవారు. కాగా గతంలో ఇక్కడ విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన కూడా చోటు చేసుకుందని కలని వాసులు ఎన్ని సార్లు చెప్పిన విద్యుత్ శాఖ అధికారులు స్పందించలేదని వారు వాపోయారు. బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే : పట్టణంలో విద్యుత్ షాక్ తో బాలుడు మరణించిన ఘటన తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని శ్రేయాన్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలాంటి సంఘట జరగడం దురదృష్ట కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలం వస్తుందని విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ల దగ్గర తగుచర్యలుతీసుకోవాలని సూచించారు.

## ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎంపీడీఓ జయరాం నాయక్



**నవాబు పేట్ మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పనులను కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామ శివారులో చేపడుతున్న ల్యాండ్ లెవలింగ్ ఉపాధి హామీ పనులను ఏపీఓ జ్యోతితో కలిసి పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ,మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఈజీఎస్ కింద ఉపాధి కోరిన ప్రతికూలికి చేతినిండా పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని,పని జరుగుతున్న సమయంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని, కూలీల హాజరు, వారు చేసిన పనులు ఖచ్చితంగా నమోదు చేయాలని ఆయన అన్నారు.

## ఎల్‌ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్డకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామానికి చెందిన లోకేష్ తండ్రి మల్డకల్ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్షల 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, చంద్రశేఖర్ రెడ్డి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంగన్వాడి సెంటర్‌ను ప్రారంభించిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** భవిష్య భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన అంగన్వాడి సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు. గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో భవిష్య భారత్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడిల సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై,రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్వాడీల సెంటర్లను నిర్మించినందుకు భవిష్య భారత్ సంస్థ వారిని బాసు హనుమంతు నాయుడు అభినందించారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా, బాసు గోపాల్, సామెలు, రాజు, బుగన్న,భవిష్య భారత్ సంస్థ సిబ్బంది అమరేష్, అంగన్వాడి సూపర్వైజర్ తెల్లమ్మ,మరియు సిబ్బంది శోభమ్మ, కవితమ్మ, లక్ష్మి, అలివేలమ్మ, మరియు పాల్గొన్నారు.

## ఫార్మాసిస్ట్‌లను ఫార్మసీ అధికారులుగా గుర్తిచడం సంతోషం

### - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డా స్వరాజ్య లక్ష్మి



**నాగర్ కర్నూలు రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి కి అసోసిషన్ సభ్యులు ఫార్మసిస్ట్ నుండి ఫార్మసీ ఆఫీసర్స్ గా గుర్తిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ కాపీలను అందించి కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ లను ఫార్మసీ అధికారులుగా గుర్తిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం సంతోషమని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో వైద్యుల తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగిన పోస్ట్ ఫార్మిసి ఆఫీసర్స్ అని , జిల్లాలో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఫార్మసీ అధికారుల కొరత ఉన్న రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమర్థంగా విధులు నిర్వహిస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా వెంకట్ దాస్ గారు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా రవి కుమార్ నాయక్, ప్రోగ్రామ్ అధికారి డా. లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తినీ సుదర్శన్, సభ్యులు శరత్ బాబు, యాదయ్య, అశోక్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సురేష్, సభ్యులు శ్రీనివాసులు, జికే.వెంకటేష్, బాలరాజ్, కుమార్,భగత్ సింగ్, అనిత , రజిని, రఘు, అనురాధ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి -ట్రాఫిక్ పోలీసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని వీర్ సావర్కర్ చౌరస్తా రహదారి పై ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు మాట్లాడుతూ ప్రజలు వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఇంట్లో పెద్ద పెద్దవాళ్లకు పిల్లలకు చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. మీ ఇంట్లో చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఇమాన్యులు, మోహన్ లాల్, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు -ఎస్సై నవీద్,ఏఓ సుదర్శన్ గౌడ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్,ఎస్ఐ నవీద్ అన్నారు. బుధవారం మండలంలోని గుడేబల్లూర్, టై రోడ్డు,ఆగ్రో రైతు సేవ కేంద్రం ,శ్రీరామ ట్రేడర్స్, వరలక్ష్మి ట్రేడర్స్ ఎరువుల దుకాణాలల్లో వ్యవసాయ అధికారి, ఎస్సై సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భద్రపరిచిన ఎరువులు, విత్తనాల స్టాక్ తో పాటు ప్యాకేట్ లను క్షుణ్ణంగా ను వారు పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి,ఎస్సై మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు విత్తనాలు , ఎరువులు కొనుగోలు చేసే సమయంలో డీలర్ సంతకంతో కూడిన రసీదులు ఇవ్వాలని,రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసిన తర్వాత తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలన్నారు. డీలర్లు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విత్తనాలు అమ్మాలని సూచనలు సలహాలు సూచించారు. యజమానులు ప్రతి ఎరువుల దుకాణం ముందు విత్తనాలు, ఎరువులు ,పురుగు మందులకు సంబంధించిన వివరాలు వాటి ధరలను సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని ఏఓ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో లూజు విత్తనాలు అమ్మకూడదని , నకిలీ ,నాసిరకం ,విత్తనాలు, ఎరువులు అమ్మితే అలాంటి వారిపై చట్టపకారం క్రిమినల్ కేసులతోపాటు వారి లైసెన్స్ రద్దు చేసి , పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై,ఏఓ హెచ్చరించారు.

## జర్నలిస్టులకు ఉచిత ఓపి సేవలు అందించండి

### - ఐఎంఏజిల్లా అధ్యక్షుడితో సమావేశమైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు

### - వైద్య పరీక్షలతో పాటు మెడిసిన్‌లో రాయితి ఇవ్వాలని విజ్ఞప్తి - సానుకూలంగా స్పందించిన అధ్యక్షుడు డాక్టర్ పీజే బాబు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు, జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత ఒపి సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం వనపర్తి ప్రెస్ కమిటీసభ్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజే బాబు ను కొత్తకోటలోని తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలను అందించి సహకరించాలని కోరారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు %×హీూ% తరఫున సహకారం అందించి సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో జర్నలిస్టులకు, జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత ఓపి సేవలు అందించడంతోపాటు వైద్య పరీక్షలలో 50 శాతం, మందుల కొనుగోలుపై 25% రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన %×హీూ% జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజే బాబు త్వరలోనే జిల్లాలోని వైద్యులతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ఉచిత ఓపి సేవలతో పాటు రాయితీల వంటి జర్నలిస్టుల సమస్యలపై చర్చిస్తామన్నారు. అంతేకాకుండా జర్నలిస్టులకు %×హీూ% తరఫున హెల్త్ కార్డులు ఇచ్చే విధంగా ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు. త్వరలోనే జిల్లా జర్నలిస్టులతో ఒక ప్రత్యేక సమావేశం కూడా ఏర్పాటు చేసుకుందామన్నారు. జిల్లా జర్నలిస్టుల తరఫున %×హీూ% వైద్య బృందానికి వనపర్తి ప్రెస్ క్లబ్ (కమిటీ) తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ప్రెస్ కమిటీ సభ్యులు బోలేమోని రమేష్, కొండన్న యాదవ్, బొడ్డుపల్లి లక్ష్మణ్, ఖలీల్, యాదిరెడ్డి, గంధం దినేష్, కుమార్, తిరుపతి, శ్రీనాథ్, మల్లికార్జున్, పురుషోత్తం, తరుణ్, గోపాలకృష్ణ, రవికుమార్, రాజు, రాజ్ కుమార్, రాజేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన చీఫ్ ప్లానింగ్ (ఇంచార్జ్) అధికారి గా బాధ్యతలు చేపట్టిన ఎస్.యోగానంద్



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన యోగానంద్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ప్రస్తుతం చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌గా ఉన్న లక్ష్మణ్ మే, 31వ తేదీన పదవీ విరమణ పొందిన నేపథ్యంలో ఆయన స్థానంలో ఎస్.యోగానంద్ నారాయణపేట జిల్లా కి అదనంగా పూర్తి బాధ్యతలు అప్పగించారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగ పరచుకోవాలి



**వంగూరు మేజర్‌న్యూస్ :** మండల రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగ పరుచుకోవాలని మండల తహసీల్దార్ మురళీమోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యలు శాశ్వతంగాపరిష్కరించబడటానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా బుధవారం మండలంలోని ఉప్పలపహాడ్ నిజాంబాద్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు వలన రైతుల భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించబడతాయని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సమస్యలలో దరఖాస్తు చేసుకొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. రెవెన్యూ గ్రామాలలోఈ నెల 16వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించి రైతుల భూ సమస్యలను పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని భూసమస్యలు ఉన్న రైతులందరూ సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ ఆర్ఐ లు వసీం సుధా రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అమరవాయిలో భూ భారతి సదస్సులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని అమరవాయి గ్రామంలో బుధవారం భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించారు. భూ భారతి సదస్సులో ఇన్చార్జికి డిప్యూటీ తహసిల్దార్ విమోచన, సీనియర్ అసిస్టెంట్ కరీం, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. దాదాపు 80 దరఖాస్తులను వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఏఆర్ఐ మహేందర్, కంప్యూటర్ ఆపరేటర్ జి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఈనెల 6 వ తేదీ శుక్రవారం మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ అధ్వర్యంలో దివ్యాంగులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు నల్లే నర్సప్ప బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ప్రత్యేక డాక్టర్ల చేత పలు రకాల పరీక్షలు నిర్వహించి ఎలాంటి పరికరం అవసరమో కేంద్రప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని అంగవైకల్యం, వికలాంగులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు కోరారు.

## మంచినీటి ట్యాంకులను రెగ్యులర్‌గా శుభ్రం చేయాలి: ఎంపీడీవో రాఘవ



**వనపర్తిరూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిట్యాల గ్రామపంచాయతీని ఎంపీడీవో రాఘవ సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాఘవ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీలు ఉన్నట్లయితే తక్షణమే మరమ్మత్తులు చేపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వర్షాలు వస్తున్నందున ప్రజలు రోగాలకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకులను రెగ్యులర్‌గా శుభ్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పూర్ణ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే రైతుల అకౌంట్ల జమచేయాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి, సాగర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కొంతమందికి మాత్రమే రైతు భరోసా వేసి చాలామంది రైతులకు మొండి చేయి చూపిందని పెండింగ్ రైతు భరోసా వెంటనే రైతుల అకౌంట్లలో జమ చేయాలనీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి, సాగర్ డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు యుటిఎఫ్ భవన్లో జరిగాయి, ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిధి హాజరై ఆయన మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు ఎకరాల వరకు ఉన్న రైతులకు రైతు భరోసా వేసిందని అందులో కూడా చాలామందికి రాలేదని అన్నారు, రాష్ట్ర వ్యవసాయ మంత్రి అప్పుడప్పుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తేదీలు ప్రకటిస్తున్నాడు తప్ప నాలుగు ఎకరాల పైబడ్డ వారికి ఇప్పటివరకు వేయకపోవడం దుర్మార్గమని అన్నారు, మళ్ళీ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందన్నారు, రైతులకు అందుబాటులోకి విత్తనాలు ఎరువులు తేవాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా ముంచిందని ఇచ్చిన హామీని ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి డబ్బులు లేవు కాబట్టి అమలు చేయలేకపోతున్నామని ప్రకటించడం శోచనీయమన్నారు, ఎన్నికల హామీలు ఇచ్చేముందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి ఆర్థిక పరిస్థితి తెలువదా అని ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శివర్గ సభ్యులు బి ఆంజనేయులు, ఆర్ శ్రీనివాస్, దేశీయ నాయక్, సి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పరుశరాములు, బాలస్వామి, ఎం శ్రీనివాస్, ఈశ్వర్, అశోక్, శివ, వర్మ, చింతల నాగరాజు, రామయ్య జిల్లా నాయకులు కాశన్న, సైదులు, బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కఠిన శిక్షలతోనే మహిళా నేరాలకు అడ్డుకట్ట




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** నేరస్తులకు కఠిన శిక్షలు వేయటంతోనే మహిళనేరాల సంఖ్య తగ్గుతుందని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, గీత అన్నారు. బుధవారంవనపర్తి సిపిఐ ఆఫీసు వద్ద భారత జాతీయ మహిళా సమాఖ్య 71 వ ఆవిర్భావ దినాన్ని నిర్వహించారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పథకాన్ని జిల్లా గౌరవాధ్యక్షురాలు కళావతమ్మ ఆవిష్కరించారు. మాట్లాడుతూ మహిళల హత్యలు, వారిపై అత్యాచారాలు, వరకట్న వేధింపులు, పని ప్రదేశాల్లో మహిళలు లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారన్నారు. కేసులు పెడుతున్న కోర్టులో రుజువు కాక నేరస్తులు తప్పించుకుంటున్నారని, లేదా తక్కువ శిక్షలతో బయటపడుతున్నారని, నేరస్తులకు భయం ఉండటం లేదన్నారు. శిక్షలు పడేలా పోలీసులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళలు, బాలికల అభివృద్ధికి పాలకులు పెద్దపీట వేసి వారి హక్కులను కాపాడాలన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలతో ఆడపిల్లలను చంపేస్తున్నారని, పెళ్లిళ్లకు ఆడపిల్లల దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేస్తామని చెబుతోందని ఆచరణలో అది కనిపించడం లేదన్నారు. మహిళా, బాలికల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు రూపొందించి అమలు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులకు టికెట్ లేదని, కొందరు సిబ్బంది బస్సులు ఆపకుండా, చులకనగా మాట్లాడుతున్నారన్నారు, కొందరు పురుష ప్రయాణికులు తప్పుడు కామెంట్లు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచకపోవటమే కారణమన్నారు. రోజు బస్సుల్లో సీట్ల కోసం స్థలం కోసం కొట్లాటలు జరుగుతున్నాయన్నారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలన్నారు. మహిళలు ఐక్యమై పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. అందుకు గ్రామాల్లో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో మహిళా సంఘాలను బలోపేతం చేసుకోవాలన్నారు. ప్రధాన కార్యదర్శి గీత పట్టణ కన్వీనర్ జయమ్మ, కోకన్వీనర్లు శిరీష, శ్రీదేవి, జయశ్రీ, జ్యోతి, కావేరి, భాగ్యమ్మ బబ్బి దితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రల కోసం స్పెషల్ బస్సులు - నారాయణపేట డిపో మేనేజర్ టి లావణ్య



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** విహారయాత్రల కోసం ప్రత్యేకించి చారిత్రక ప్రదేశాలు మరియు ఇతర ఆకర్షణలను సందర్శించడానికి, నారాయణపేట డిపో రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) స్పెషల్ బస్సులు నడుపుతోందని డిపో మేనేజర్ టీ లావణ్య బుధవారం పత్రిక మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ బస్సులు సాధారణ బస్సుల కంటే విభిన్నమైనవి, ఇవి పర్యాటకులకు సులభమైన ప్రయాణ సౌకర్యాలను అందిస్తాయని విహారయాత్రల కోసం స్పెషల్ బస్సుల ఒకరోజు రెండురోజుల టూర్ ప్యాకేజీలుగా ఏర్పాటు చేస్తూ నారాయణపేట బస్టాండ్ నుండి బస్సు మొదలవుతూ టూర్ ముగించుకొని తిరిగి నారాయణపేట బస్టాండ్ కు చేరుకుంటుందన్నారు. మొదటి టూర్ ప్యాకేజీ ఒక వ్యక్తికి డీలక్స్ 1050 రూ. చొప్పున యానగుంది, చిలుకూరు బాలాజీ, అనంత పద్మనాభ స్వామి, బుగ్గ, అనంతగిరి కొండలు, కోటిపల్లి, దామగుండం 2వ టూర్ ప్యాకేజీ ఒక వ్యక్తికి డీలక్స్ 1000 రూ. చొప్పున కురుమూర్తి కందూర్-బిచ్పల్లి అలంపూర్ శ్రీరంగనగర్ పాంపూర్ 3వ టూర్ ప్యాకేజీ ఒక వ్యక్తికి డీలక్స్ 1600 రూ. సూపర్ లగ్జరీ 1900 రూ. చొప్పున యాదగిరిగుట్ట, కొలనుపాక, స్వర్ణ గిరి, రామలింగేశ్వర్, 4వ టూర్ ప్యాకేజీ ఒక వ్యక్తికి 900 రూ. చొప్పున పసుపుల, మక్తల్-మాగనూర్, గుడిబళ్లూర్-దేవసూగుర్, మంత్రాలయం, పంచముఖి, 5వ టూర్ ప్యాకేజీ 2 రోజుల ప్రయాణం ఒక వ్యక్తికి డీలక్స్ 2100 రూ. సూపర్ లగ్జరీ 2500 రూ. చొప్పున జోగులాంబ, బీచుపల్లి , పెబ్బేరు శ్రీరంగాపూర్ , వనపర్తి, శ్రీశైలం, మద్దిమడుగు ఉమామహేశ్వరం, పాల్యం పై ప్యాకేజీలపై ఎలాంటి సందేహాలు ఉన్న డిపో మేనేజర్ 9959226293, ఏ ఎం 73 82 82 61 09 , 7382828050 ఫోన్ నెంబర్ల సంప్రదించాలని సూచించారు. ఒకే ప్యాకేజీలో అన్ని సీట్లు బుక్ చేసిన వారికి ఒక వ్యక్తికి ఉచితంగా ప్రయాణం ఉంటుందన్నారు. ఇట్టి ప్యాకేజీని కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు, వివిధ సంస్థలు మరియు ఇతర పర్యాటకులు ఈ స్పెషల్ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇంటర్ బ్యాచ్ (1981-83) వారి సేవలు అందరికీ ఆదర్శనీయం

### - డీఎంహెచ్ఓ డాక్టర్ కే జయచంద్ర మోహన్



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1981 83 సంవత్సరాల మధ్య ఇంటర్మీడియట్ చదివిన వారి సేవలు ఆపూర్వం, అమోఘం, అందరికీ ఆదర్శనీయం అంటూ చలివేంద్రం ముగింపు సభలో డీఎంహెచ్ఓ డాక్టర్ కే జయచంద్ర మోహన్ పాల్గొని వారిని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 330 మంది విద్యార్థులలో సగం మంది 108 మంది దంపతులతో కూడిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం 20లో నిర్వహించి ఒక చరిత్ర సృష్టించగా వారంతా ఒక సమూహంగా ఏర్పడి సేవా కార్యక్రమాల రూపకల్పన చేసి 2021 నుండి ఈ రోజు వరకు ప్రతి సంవత్సరము ఎండాకాలంలో ఉగాది నుండి ఏరువాక పూర్ణం వరకు ఉచిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమని. అదే చలివేంద్రంలో ప్రతి బుధవారము మజ్జిగ ను కూడా ఉచితంగా పంపిణీ చేయడం విశేషమని ఈనాటి మజ్జిగ పంపిణీ జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వారి సేవలను కొనియాడినారు. గత రెండు సంవత్సరాలుగా మంచినీటి సరఫరాను ఉచితంగా ఇంటర్ గ్రూపులో చదివిన దివంగత కేఏ దత్తాత్రేయ రైల్వే డిపార్ట్మెంట్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కోన వెంకటేష్ తిరుమల వాటర్ కోనమోహన్ మామా స్ ఫుడ్ కోర్ట్ ఉచితంగా ఉచితంగా పంపిణీ వారే నిర్వహించడం చాలా స్ఫూర్తిదాయకమని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ మేడం ప్రభాకర్ తమ సందేశంలో తెలిపినారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మీలగిరిరావు కాంప్లెక్స్ విహెచ్పి పట్టణ మాజీ అధ్యక్షులు, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కొల్లంపల్లి సత్యనారాయణ ఆర్టీసీ కండక్టర్ రిటైర్డ్ డి సత్యనారాయణ కారుముంగి ఆనంద్ ఈ వెంకట నరసింహారెడ్డి సుతారి సత్యనారాయణ రెడ్డి, సాక సాయిబాబా కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## వంతెన నిర్మాణం పనులకు భూమి పూజ



**గుండుమాల్ మేజర్ న్యూస్:** గుండుమాల్ మండల కేంద్రం నుండి అమ్లికుంట గ్రామానికి కలుపుతూ మధ్యలో గల వాగుపై వంతెన నిర్మాణానికి ఎస్‌డిఎఫ్ కింద మంజూరైన ఐదు కోట్ల నిధులతో వంతెన నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రం రెడ్డి మాజీ ఎంపీపీ మధుకర్ రావు భూమి పూజ చేశారు కార్యక్రమంలో పిఆర్ఏ ఈ అంజిరెడ్డి, నాయకులు ఈశ్వరయ్య, నరసింహారెడ్డి, వెంకటయ్య, నరసయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు చేయూత నిద్దాం : శంకరోళ్ళ రవికుమార్



**ఉట్కూర్ మేజర్ న్యూస్:** చదువు కుంటేనే వ్యక్తికి భవిష్యత్తు ఉందని పేద విద్యార్థులకు చేయూత నిద్దామని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ల రవికుమార్ అన్నారు. ఉట్కూరు మండలం లోని ఎడివెల్లి గ్రామంలో వార్డు మెంబర్ వెంకటప్ప, తాయప్ప, బూరెల్లి రవి,రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఎస్‌సి, ఇంటర్ ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శంకరొల్ల రవికుమార్ మాట్లాడుతు ఎవరికైనా చదువుకుంటేనే భవిష్యత్తు ఉందని అన్నారు. నైపుణ్యం ఉన్నా చదువుకునే స్తోమతలేని పేద విద్యార్థులకు తమ వంతుగా చేయూత నివ్వాలని కోరారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చదువులో రాణించాలని అన్నారు. మంచి చదువు తూనే బంగారు భవిష్యత్తు ముడిపడి ఉందని అన్నారు. అంతే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. చదువులో ఇలాగే ప్రతిభ చూపి తల్లిదండ్రు లకు గ్రామానికి సమాజానికీ మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు,గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిపిసిసి కార్యవర్గంలో ఎమ్మెల్యే మెగా రెడ్డికి సముచిత స్థానం కల్పించాలి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** టిపిసిసి కార్యవర్గంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సముచిత స్థానం కల్పించాలని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గెలిచిన అతి తక్కువ కాలంలోనే ప్రజలలో మెప్పు పొంది ఎమ్మెల్యేగా తనకంటూ గొప్ప గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు మేఘ రెడ్డి అని, అభివృద్ధిలో పోటీ పడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ వస్తున్నారని అలాంటి నాయకునికి టిపిసిసి కార్యవర్గంలో చోటు కల్పించాలని వారు కోరారు.

## డా. రాంబాబు సంతాప సభను విజయవంతం చేయాలి : జిల్లా విశ్వహిందూ పరిషత్



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు దివంగత డాక్టర్ రాంబాబు సంతాప సభను ఈనెల 6వ తేదీన జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్‌గార్డెన్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు సురేఖ రాంబాబు, గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ నారాయణపేట కమిటీ బృందం బుధవారం ప్రకటనలో తెలిపారు. అనతి కాలంలోనే విశ్వహిందూ పరిషత్ అభ్యున్నతి కోసం ఎంతో పాటు పడ్డాడని దురదృష్టవశాత్తు ఆయన మరణం విశ్వహిందూ పరిషత్ కు, జిల్లా ప్రజానీకానికి తీరనిలోటని పేర్కొన్నారు. సంతాప సభకు విశ్వహిందూ పరిషత్ తెలంగాణ అధ్యక్షులు బి. నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి పరాయితం లక్ష్మీనారాయణ, పాలమూరు సంఘ చాలకులు ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరవుతారన్నారు. ఈ సంతాప సభకు డాక్టర్ రాంబాబు అభిమానులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా

### - బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి - ఈనెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం

### - జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు అత్యాధునికా పరికరాలచే బోధన విద్యార్థులకు అందించడం జరుగుతుందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభానికి ముందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 560, ప్రాథమికోన్నత పాఠశాలలు 125, ఉన్నత పాఠశాలలు 131, ఎయిడెడ్ పాఠశాలలు 14 ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయ్యాయని అందుకనుగుణంగా జిల్లాలో ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి చేయాలని డిఇఓ సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాల స్థాయిలో బడిబాట కార్యక్రమంలో రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచడం, గుణాత్మక విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ఆరో తేదీ నుండి చేపట్టనున్న బడిబాటకు ఏర్పాట్లు పూర్తి పూర్తి చేశామని తెలిపారు. ఇదివరకే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి అధికారులతో సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేయడం పూర్తి అయిందని తెలిపారు. మండల స్థాయి, నేడు జూన్ 5న పాఠశాల స్థాయి సన్నద్ధ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జూన్ 6న బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాల స్థా యిలో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. గ్రామస్తుల సహకారంతో బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని సమీప పాఠశాలలో చేర్పిస్తారు. 7న ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి, వారి జాబితా తయారు చేయాలి. 7 నుండి 10వ తేదీ వరకు పాఠశాల పరిధిలోని పిల్లలను గుర్తించి వారు బడిలో చేరేలా చేయడం, అంగన్‌వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించాలి. గ్రామ విద్యా రిజిస్టర్‌లో ఈ సందర్భంగా మార్పులు చేయాలి. 5వ, 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత తరగతుల్లో నమోదు చేయించాలి. గత సంవత్సరంలో తక్కువ నమోదు ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో తల్లిదండ్రులను కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ఈ విద్యాసంవత్సరంలో నమోదు పెంచడానికి కృషి చేయాలి. బాల కార్మికులను గుర్తించి, వారిని చదువుకునేలా చేయాలి. పుస్తకాలు, ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉంచుకోవాలి. 11న తరగతి గదులను శుభ్రం చేయడం, మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. 12న పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా పండుగ వాతావరణంలో బడి తెరిచి తల్లిదండ్రులను పిలిచి వారితో సమావేశం కావాలి. మంచి ఫలితాలు సాధించిన పూర్వ విద్యార్థులతో ఇతర విద్యార్థులను ప్రోత్సహించాలి. తేదీన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలని, అదే రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలను అందించాలని అన్నారు 13న విద్యార్థులందరినీ బడికి రప్పించడం, సామూహిక విద్యాభ్యాసం నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. 16న ఎఫ్ఎల్ఎన్, ఎల్ఈపి దినోత్సవం నిర్వహించాలని 17న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించలని 18న తరగతి గదుల డిజిటలీ కరణపై అవగాహన, మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలని సూచించారు 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని అన్నారు నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్ని సకల సౌకర్యాలతో విద్యార్థుల భవితకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేసవి సెలవుల తర్వాత ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని డీఈవో తెలిపారు. విద్యార్థికి ఉచిత విద్యతోపాటు వారిలోని నైపుణ్యాలను పెంచేందుకు అనేక రకాల కార్యక్రమాలు పాఠశాలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం బడుల్ని తీర్చిదిద్దింది. విద్యార్థికి ఏకరూప దుస్తులు, 2 జతల యూనిఫాం, ఉచితంగా పాఠ్య, రాత పుస్తకాలను పాఠశాలలు తెరిచిన మొదటిరోజునే అందజేసేలా ఏర్పాట్లు చేశామని డిఈవో తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ టెక్నాలజీ, డిజిటల్ విద్య, క్రీడాలతో పాటు అనేక రకాల కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో ముడుమాల ప్రభుత్వ పాఠశాల ఖ్యాతి



**కృష్ణ మేజర్ న్యూస్ :** హైదరాబాద్‌లో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం, ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ లో మంగళవారం నిర్వహించిన ట్రైనింగ్ లో రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో ముడుమాల ప్రాథమిక పాఠశాల ఖ్యాతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ వివరించారు. 18జిల్లాల నుండి వచ్చిన 324 మంది ఎంఈఓ లు ట్రైనింగ్‌లో భాగంగా ఆర్ జెడి విజయలక్ష్మి మరియు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ సమక్షంలో మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో 2024-25 గత విద్యా సంవత్సరంలో నిర్వహించిన అభివృద్ధి, విద్యా వ్యవస్థ ను,ఏఐ ,డిజిటల్ తరగతులతో పిల్లలకు సులభతరంగా విద్యా ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం సర్కార్ బడి బలోపేతానికి కృషి చేస్తుందని , మౌలిక వసతులు కల్పించినట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల, దాతల సహాయ సహకారాలు, స్వచ్ఛంద సేవా సంస్థల విరాళాలు, పూర్వ విద్యార్థుల సహాయం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మద్దతు, ఉపాధ్యాయ విద్యార్థి బృందం కృషిని, సాదించిన అభివృద్ధిని నాడు నేడు సంబంధించిన క్లిప్స్ ని డిస్ప్లే పై ప్రదర్శించి వివరించినట్లు హెచ్ఎం తెలిపారు. మరోసారి కృష్ణ మండలాని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన డిఈఓ ,జిల్లా కలెక్టర్ , సిహెచ్ఎం, ఎంఈఓ, ఎస్ఓ,ఏఎంఓ ,లకు పాఠశాల బృందం, ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## తక్కువ కాలపరిమితితో అధిక దిగుబడి - కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు



**అమరచింత, మేజర్ న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం మదనాపురం లో సాంకేతిక విత్తన ఉత్పత్తి ద్వారా తయారుచేసిన విత్తనాలను ఉపయోగించుకున్నట్లయితే రైతులందరూ అధిక దిగుబడిని పొందవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞుడు డాక్టర్ సురేష్ రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని కొంకనివానిపల్లి, పామిరెడ్డి పల్లెలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞుడు డాక్టర్ సురేష్, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ అనిత లు హాజరై రైతులకు పలు సూచనలను ఇచ్చారు. అధిక సాంద్రతలో విత్తుకోవడానికి ఐ సి హెచ్ -5 అనే హైబ్రిడ్ ఆముదం విత్తనాలు అందుబాటులో ఉన్నావని తెలిపారు. ఈ ఆముదం రకం ను రైతులు వ్యవసాయ భూమిలో సాగు చేసుకున్నట్లయితే తక్కువ కాల పరిమితితో అధిక దిగుబడిని పొందవచ్చునని ఆయన తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఉత్పత్తి చేసిన ఆముదం రకం విత్తనాలను రైతులు తీసుకువెళ్లాల్సిందిగా శాస్త్రజ్ఞులు తెలిపారు. రైతులు సాగు చేస్తున్న భూములలో భూసారం పెంచుకోవడానికి రైతులు జనులుగా వంటి పచ్చడట పంటలను సాగు చేసి భూమిలో దున్నాలని శాస్త్రజ్ఞురాలు డాక్టర్ అనిత రైతులకు సూచించారు. రైతులందరూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సిందూర్ వరసిద్ధ వియకుడు అందరికీ శుభాలు కలిగించాలి : మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని అయోధ్య నగర్ కాలనీలో గత మూడు రోజులుగా ఎంతో నిష్టతో జరుగుతున్న శ్రీ సిందూర గణపతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని పూజలు చేశారు. బుధవారం వినాయకుడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సింహలగ్నంలో యంత్ర స్థాపన,విగ్రహ స్థాపన,ప్రాణ ప్రతిష్ట,పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన భక్తుల తో మాట్లాడుతూ అది దేవుడు గణపతి ఆశీసులు అందరికీ ఉండాలని ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అలాగే నవగ్రహ పూజ కార్యక్రమంలో పాల్గొనీ ఆలయాన్ని నిర్మించిన కాలని కమిటీ సభ్యులకు, దాతలను అభినందించారు.

## విజయలక్ష్మికి పిహెచ్డి అవార్డు



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఎం. విజయలక్ష్మి ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు పీహెచ్డీ అవార్డు అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహాచార్యులు ఏ చందోజీ రావు పర్యవేక్షణలో జానపద సాహిత్యంలో హాస్యం అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు అవార్డును ప్రకటించినట్లు ఆమె తెలిపారు. జానపద సాహిత్యం లో విశ్వవిద్యాలయ స్థాయిలో ఇప్పటివరకు పరిశోధన డిగ్రీని ఎవరూ పొందలేదని, విజయలక్ష్మి చేసిన కృషికి అవార్డు రావడం ప్రశంసనీయమని పలువురు అభినందించారు.

## వనపర్తి పై పేట జట్టు ఘన విజయం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అండర్ 19 ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ లీగ్ పోలియో బుధవారం వనపర్తి జట్టుపై నారాయణపేట జట్టు 62 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జరిగిన లీగ్ పోటీలో మొదట బ్యాటింగ్ చేసిన నారాయణపేట జట్టు 196 పరుగులు చేసింది.విష్ణు 51 పరుగులు,అవరన్ 39 పరుగులు,మహేష్ 34 పరుగులతో రాణించారు.వనపర్తి బౌలర్లలో రోహిత్ 4,చరన్ 2,దినేష్ 2 వికెట్లు పడగొట్టారు.అనంతరం బ్యాటింగ్ చేసిన వనపర్తి జట్టు 134 పరుగులకు ఆలౌట్ అయి ఓటమి చెందింది.అంతకు ముందు డి ఆర్ డి ఓ మోగులప్ప మోయిలను ప్రారంబించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీలో రాణించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం డి డి ఎ అబ్జర్వర్ మున్నాన్,జిల్లా ఇంఛార్జి రమణ,జనార్ధన్,అన్వర్ పాషా,కార్తిక్ పాల్గొన్నారు.

## నేడు సీనియర్ సిటిజన్ ఫోరం ఎన్నికలు

**పాలమూరు మేజర్ న్యూస్:** ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న పట్టణ సీనియర్ సిటిజన్ ఫోరం ఎన్నికలు నేడు ఉదయం 10 గంటలకు, స్థానిక బీఈడీ కళాశాల ఆవరణలోని సర్వశిక్ష అభియాన్ ఆర్వీఎం హాల్ లో జరుగనున్నాయి. సమాజంలో పౌరులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృద్ధులు, ఆస్తీ సమస్యలు, పిల్లల వేదింపులు, పోషణ, గెంటి వేత వంటి కేసులు, ఉచిత అన్నదానాలు, వైద్య శిబిరాలు,దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ, చలివేంద్రాలు, అనాధలు,దిక్కులేని వృద్ధులను అనాధాశ్రమంలో చేర్పించి వసతి కల్పించడం లాంటి సేవా కార్యక్రమాలతో పట్టణ సీనియర్ సిటిజన్ ఫోరం ఆదర్శ నీయంగా నిలిచింది. సేవలను విస్తృతం చేసేందుకు నూతన కమిటీ ఎన్నికలు జరగనున్నాయి.

# వ్యాక్సిన్ మరియు మందుల స్టాక్ క్రమ పద్ధతిలో నిర్వహించాలి

**- రోటసిల్ వ్యాక్సిన్, ఐరన్ ఫోలిక్ మాత్రల నిర్వహణపై ఫార్మసీ అధికారులకు శిక్షణ**
**- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారినీ డా స్వరాజ్య లక్ష్మి**




**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** వ్యాక్సిన్ మరియు మందుల స్టాక్ క్రమ పద్ధతిలో నిర్వహించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారినీ డా స్వరాజ్య లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ 2డోస్ రోటా సీల్ వ్యాక్సిన్లు కోల్డ్ చైన్ నిల్వ మరియు పంపిణి, మందుల నిలువ మరియు పంపిణీ చేయడం పద్ధతి ప్రకారం నిర్వహించాలని ఫార్మసీ అధికారులకు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేటులోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ఫార్మసీ అధికారులకు 2డోస్ రోటా సీల్ వ్యాక్సిన్ నిర్వహణ, అనిమియా ముక్తి భారత్‌లో భాగంగా ఐరన్ ఫోలిక్ మాత్రలు , కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మే నెల 11 వ తారీకు నుంచి చిన్నారులలో నీళ్లవిరేచనాల నియంత్రణకు రోటా వైరస్ వ్యాక్సిన్( ఒక మోతాదు) నుంచి రోటసిల్ వ్యాక్సిన్ ( రెండు మోతాదులు) కి మారుతున్నందున రోటసిల్ వ్యాక్సిన్ చిన్నారులకు నోటి ద్వారా ఎంత మోతాదులో ఇవ్వాలి, స్టాకు నిర్వహిన గురించి అవగాహన కలిగించారు. అనీమియా ముక్తు భారత్ కార్యక్రమంలో భాగంగా 6 -59 నెలల చిన్నారులకు కావలసిన ఐరన్ ఫోలిక్ సిరపులు, 5-19 సంవత్సరాల పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు, ప్రత్యుత్పత్తి వయసులో గల 15-49 సంవత్సరాలు వయసుగల మహిళలకు వినియోగించి గులాబీ మరియు నీలం రంగు ఐరన్ ఫోలిక్ మాత్రల సేకరణ, పంపిణీ మరియు నిలువ నిర్వహణ గురించి తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కల ఫార్మసీ అధికారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి లబ్ధిదారులకు కావలసిన మాత్రలను ఏ విధంగా అంచనా వేసి ఆన్లైన్లో సెంట్రల్ మెడిసిన్ స్టోర్ కు ఇండెంట్ పెట్టాలి మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి వారి అవసరమైన మేరకు ఏ విధంగా పంపిణీ చేయాలో అనే ప్రక్రియ గురించి శిక్షణ ఇచ్చారు. అలాగే కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులైన నిరోద్, నోటి మాత్రలు, కాపర్- టీ, ఇంజక్షన్ అంతరతదితర అవసరమైన మందులను, పద్ధతులను కుటుంబ నియంత్రణ పోర్టల్ లో ఎఫ్.పి.ఎల్.ఎం. ఐ.ఎస్. పోర్టల్ లో ఇండెంట్ పెట్టాలి, ఏ విధంగా పంపిణీ చేయాలి తదితర ప్రక్రియ గురించి ఫార్మసీ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ ఎం వెంకట్ దాస్ , జిల్లా టీకా కరుణ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా మాత సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, జిల్లా ఫార్మసీ స్టార్ సూపర్వైజర్ సురేష్ కుమార్, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఫార్మసీ అధికారుల శిక్షకులు అనిత, డి. పి .ఎచ్. ఎన్. మంగమ్మ, వాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ దివ్య, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. బుధవారం అవుసలికుంట గ్రామంలో సైబర్ మోసాలపై అరికట్టడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అవలంబించే కొన్ని విషయాలను వివరించారు. మేము సిబిఐ పోలీసులమని మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తామని బెదిరించి డబ్బులు గుంజడం జరుగుతుందని అలాంటివి నమ్మొద్దని అన్నారు. మీ అబ్బాయి, అమ్మాయి డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయ్యారని కాల్ వస్తే అనుమానించాల్సిందే కంగారు పడవద్దన్నారు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టిన వెంటనే అదిక లాభాలు వస్తాయని వచ్చే ప్రకటనలు నమ్మవద్దన్నారు. యూట్యూబ్ వీడియోలకు లైకులు కొడితే డబ్బులు ఇస్తామని ఆఫర్ చేస్తారు అలాంటి మోసాలు నమ్మొద్దని, మీ క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని లేదా మీకు తెలియకుండా లావాదేవీలు జరిగాయని దానికి సంబంధించిన ఓటిపి చెప్తే సరి చేస్తామని చెప్పే కాల్స్ నమ్మొద్దన్నారు. కొంత నగదు మీ ఖాతాలో పడినట్లు ఫోన్‌పేకిఫేక్ మెసేజ్ పంపిస్తారు అలాంటప్పుడు వెంటనే బ్యాంక్ అకౌంట్ చెక్ చేసుకోవద్దు అని ఒకవేళ చెక్ చేయవలసి వస్తే అరగంట ఆగి చూడాలన్నారు. కేవైసీ గడువు ముగిసింది అకౌంట్ అప్డేట్ చేసుకోవాలంటే ఈ లింక్ పైక్లిక్ చేయమని మెసేజ్ వస్తే అటువంటి లింకులపై క్లిక్ చేయొద్దన్నారు.పన్ను వాపస్ చేయిస్తామని చెబుతారన్నారు. షాపింగ్ మాల్స్ లో మీరు బహుమతి గెలిచారని ఓటీపీ చెప్పండి అని చెప్తారన్నారు. యువతకు లోన్లు ఇస్తామని, మీరు లక్కీ డ్రా లో విన్నారని మీకు కొంత అమౌంట్ వస్తుందని అది రావాలంటే మీరు ముందుగా కొంత అమౌంట్ చెల్లించాలని ఫేక్ కాల్స్ చేస్తుంటారని అలాంటి వాటిని నమ్మొద్దన్నారు. ఇలా ఎన్నో రకాల మాయమాటలు చెప్పి మీ డబ్బును సైబర్ వాళ్ళు స్వాహా చేస్తున్నారని హెచ్చరించారు. ఇటువంటి మాయ మాటలు నమ్మకండి మోసపోకండి. ఒకవేళ మోసపోతే వెంటనే 1930 కు కాల్ చేసి జరిగిన నేరంపట్ల ఫిర్యాదు చేయాలని అన్నారు. లింగాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ సైబర్ నెంబర్. 8712659680 కు కాల్ చేయాలని సూచించారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ అవగాహన సదస్సు



**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం మదనాపురం వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో 'వికసిత్ కృషి సంకల్ప అభియాన్' అవగహన సదస్సులో భాగంగా బుధవారం చిన్నచింతకుంట మండల రైతువేదిక నందు రైతులకు వానాకాలం సాగు చేసే పంటలపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత నూనె గింజల పరిశోధన స్థానం నుండి ప్రధాన శాస్త్రవేత్తలు జి.సురేష్ కుమార్ మరియు ఆర్ దుర్గా ప్రసాద్ హాజరై నూనెగింజల పంటలైన ఆముదం, ప్రొద్దు తిరుగుడు, వేరుశనగ సాగు సమస్యలపై అవగాహన కల్పిస్తూ డిసిహెచ్-519, ఐ సి హెచ్-66, ఐ సి హెచ్-5 విత్తనాలను సాగు చేయాలని తెలిపారు. కె.వి.కె మధనానపురం ప్రధాన శాస్త్ర వేత్త రాజేంద్ర రెడ్డి వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, జీవన ఎరువుల వాడకం, సేంద్రీయ వ్యవసాయం మరియు చిరుధాన్యాలు, పప్పు ధాన్యాల సాగు ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్ ఖన్నా, వ్యవసాయ విస్తరణ అధికారులు అనిల్ కుమార్ రెడ్డి, తిరుపతయ్య, శాంసన్ , మోనికా, చంద్రకళ, అనిత మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా విధానాన్ని బలోపేతం చేద్దాం : టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత




**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు గాను విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం అమరచింత మునిసిపాలిటీలో టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియ ప్రచార జాతను నిర్వహించారు. ఈ సందర్భంగా రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి నాణ్యమైన విద్యను పొందుటకు విద్యార్థులకు ప్రభుత్వం బోధన వసతులను కల్పించిందని తెలిపారు.ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలలో విద్య ఒక వ్యాపారంగా మారి విద్యార్థులకు మోయలేని ఆర్థిక భారాన్ని పెంచి అనేక రకాలుగా మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ప్రభుత్వ బడులలో తమ తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ విద్యా విధానాన్ని బలోపేతం చేయుటకు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు డి కృష్ణ, తిమ్మప్ప, శ్రీనివాసులు గౌడ్, హమీద్, మండల నాయకులు అగ్రిప్ప, ఆదామ్, బి.టి. కిరణ్, విశ్రాంత ఉపాధ్యాయులు లూథర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై నవీద్



**కృష్ణ మేజర్ న్యూస్ :** చెక్ పోస్ట్ దగ్గర అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిరంతరం వాహనాలు తనిఖీలు చేపట్టాలని ఎస్సై ఎస్.ఎం.నవీద్ అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని 167 జాతీయ రహదారి కృష్ణ బ్రిడ్జి కర్ణాటక సరిహద్దులో చెక్ పోస్ట్ ను ఎస్సై ఎస్.ఎం.నవీద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనంతరం పలు రికార్డు రిజిస్టర్లను ఎస్సై పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ త్వరలో జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా సరిహద్దులోనీ బోర్డర్ చెక్ పోస్టు వద్ద అధికారులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి, వాహనాల నెంబర్లను రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. గోవులను అక్రమంగా తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా పశువులను తరలిస్తే వాటికి సంబంధించిన వెటర్నరీ డాక్టర్ ఆమోదించిన పత్రాలను కలిగి ఉండాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీద్ హెచ్చరించారు.

## నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు. నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్ యువజన సంఘం నేతలు.



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజును బుధవారం పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సిఐని కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు బిసమల్ల ఆనంద్, కొంకి విజయ్, టీచర్ నారాయణ, శ్రీను టీచర్, చిక్కుడు ఎల్ల స్వామి, మందారి ప్రభాకర్, యాదగిరి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎస్పి బాలు 79వ జయంతి వేడుకలు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నేటికళాకారులకు స్ఫూర్తి ఎస్పిబాలు అని 12 బాషల్లో తన సుమధుర కంఠంతో 40వేలకు పైగా తన గీతాలను ఆలాపించి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహొన్నత గాయకులు ఎస్పి బాలుఅని సృష్టి ఉన్నంత వరకు బాలు పాటలు బ్రతికి ఉంటాయాని ప్రముఖ జనరల్ ఫిజిషియన్ గందే కార్తీక్ కుమార్ అన్నారు బుధవారం బాలకేంద్రంలో బాలు 79వ జన్మదిన వేడుకలు బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి చిన్నారులకు పండ్లు మిఠాయిలు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో డివై ఎస్వో వెంకటేష్ శెట్టి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు నారాయణ్ రెడ్డి, టివి రెడీ యో గాయకులు సంగ నర్సింహులు మోహన్ కుమార్ వసంత్ జ్ఞానామృత పర్వీన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యం ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యమని మక్తల్ ఎస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామంలో అయ్యప్ప ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి హాజరై మాట్లాడుతూ... నేరాల నియంత్రణకు సీసీ కెమెరా ఏర్పాటు తప్పనిసరి అని ఒక్క కెమెరా 100 మందితో సమానమని ప్రస్తుత కాలంలో గ్రామాల్లో పట్టణాల్లో శాంతిభద్రతలు కాపాడటంలో దొంగతనాలు తగ్గించడంలో అవి ఎంతగానో ఉపయోగపడతావని సీసీ కెమెరాల ద్వారా 50% నేరాలను అదుపు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు.వాటి ఏర్పాటుకు గ్రామ సభ్యుడు పి.తిరుపతయ్య ముందుకు రావడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి పూజారి కురుమయ్య పి.మల్లప్ప కావలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ జిల్లా ప్రథమ మహాసభలు విజయవంతం చేయండి

### - టియుసిఐ జిల్లా అధ్యక్షులు యస్. కిరణ్



**మక్తల్ మేజర్న్యూస్:** పట్టణకేంద్రంలో మున్సిపల్ ఆఫీస్‌లో టియుసిఐ జిల్లా అధ్యక్షులు యస్. కిరణ్ మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 15 ,16న జరిగే ప్రథమ మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలకు గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, ఆటో, రైస్ మిల్, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం ఆటో వర్కర్స్, మిషన్ భగీరథ, మధ్యాహ్న భోజన కార్మికులు,భవన ఇతర నిర్మాణ కార్మికులు,అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని యస్. కిరణ్ పిలుపునిచ్చారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలనీ కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలనీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా అమ్మడం జరుగుతున్నది కార్మిక హక్కులను కాలరాయడం జరుగుతున్నది అన్నారు. కార్మిక హక్కులు మనవి మనకు దక్కాలంటే పోరాడాలని పిలిపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొలిమిరాములు జి కృష్ణయ్య బండారి మల్లేష్ నరేందర్ నరసింహ బండారు రవి తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం: శివ శంకర్



**దామరగిద్ద మేజర్ న్యూస్:** దామరగిద్ద మండల పరిధిలోని కాను కుర్తి గ్రామంలో 30 మంది పోలీసు అధికారులు, సిబ్బంది తో ఆకస్మికంగా (కార్డెన్ సెర్చ్) కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించి ఎవరైనా కొత్త వ్యక్తులు ఉన్నారా అని మరియు సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ పేట సీఐ శివశంకర్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ,మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, వాహనాల సంబందించిన అన్ని ధ్రువపత్రాలు కల్గి ఉండాలి అన్నారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, చట్టపరమైన చర్యలుతీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు స్వచ్ఛందంగా సీసీ. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని %జ×% గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు రాజు,రాముడు, మహేశ్వరి, %=ూ×% లు శివ శంకర్, మద్దయ్య, పోలీసు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి - ట్రాఫిక్ పోలీసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలనీ ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తు కోరారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలోని వీర్ సావర్క ర్ చౌరస్తా రహదారి పై ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహన దారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మార్కెట్ కి వచ్చి పోయేటప్పుడు ఏమరపాటుగా ఉంటే మనకు తెలియకుండానే దొంగతనాలు చేస్తున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఇంట్లో పెద్ద పెద్దవాళ్లకు పిల్లలకు చెప్పాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. మీ ఇంట్లో చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఇమాన్యులు, మోహన్ లాల్, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడ,మగ పంటల సాగులో రైతులు నష్టపోకుండా ప్రతి సాగును వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అగ్రిమెంటు చేసుకోవాలి

### - విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** నూతన విత్తన చట్టం%-%2025 రూపకల్పనలో ప్రజల సూచనలు తీసుకొని,త్వరలో అమలులోకి వచ్చేలా చర్యలు చేపడతామని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపారు. ఐడీఓసీ మీటింగ్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుతం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “నూతన విత్తన చట్టం-2025”ముసాయిదా తయారికై ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు,జోగులంబ గద్వాల్ జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ ఆర్గనైజర్స్, విత్తన కంపని ప్రతినిధులు, డీలర్లు,రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విత్తన చట్టం వల్ల విత్తనోత్పత్తి చేస్తున్న రైతులు, పంటలు సాగుచేస్తున్న రైతులు నష్టపోతున్న తీరును, దీన్ని నివారించాల్సిన అవసరాన్ని కమిటీ సభ్యులు సభ ముందు ఉంచారు. దీనిలో భాగంగా కంపెనీ ప్రతినిధులు, డీలర్లు,రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. విత్తనోత్పత్తి చేస్తున్న రైతులకు తగిన గిట్టుబాటు ధర చెల్లిస్తే ఈ నాణ్యత ప్రమాణాలు పాటించవచ్చుని తెలిపారు. ఆర్గనైజర్ల వ్యవస్తను చట్ట బద్ధం చేయాలని,రైతులతో పండిస్తున్న వారికి కనీస విద్యార్హతలను పెట్టాలని, వారికి లైసెన్సు ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. విత్తనోత్పత్తి చేస్తున్న ప్రతి రైతు వివరాలు (ఆర్గనైజర్ల ద్వారా/కంపెనీల ద్వారా వ్యవసాయ శాఖ ద్వారా రెజిష్టరు చేసుకోవాలని, నష్టం జరిగినప్పుడు ఈ వివరాలను రైతులకు సాయపడేలా ఉపయోగించాలన్నారు. మన రాష్ట్రంలో ఎక్కువగా అమ్మబడుతున్న ట్రూత్ ఫుల్ విత్తనాలకు బదులు సర్టిఫైడ్ సీడ్ ను రైతులకు అందుబాటులోనికి తీసుకురావాలని అన్నారు. ఆడ,మగ పంటల ఉత్పత్తిలో / సాగులో రైతులు నష్టపోకుండా 'ప్రతి' సాగును వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అగ్రిమెంటు చేసుకోవాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న చట్టంలోని శిక్షలను పెంచుతూ కఠినంగా ఉత్పత్తిదారులు,కంపెనీ,డీలర్లుకు అలాగే ఆర్గనైజర్లకు కూడా వర్తించేలా చేయాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ఈ విత్తన చట్ట ముసాయిదా కమిటీని ఏర్పాటు చేయడంతో అర్థం చేసుకోవచ్చుని తెలిపారు.అందరి సూచనలు, సలహాలు కమిటీ పరిగణలోనికి తీసుకొని విత్తన చట్టం ఏర్పాటుకావడంలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డి. నర్సింహారెడ్డి, కె.శివప్రసాద్, డి ఏ ఓ సంగారెడ్డి, యామ్.వి. నాగేశ్ కుమార్ ( డైరెక్టర్ సీడ్స్, పీజేటియు,అనిత డీడీఏ (సిడి.ఏ.హైదరాబాద్) , రామంగానేయులు,( ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,సెంటర్ సస్టేనబుల్ అగ్రికల్చర్ ),జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ ఏడిఏ లు,ఏఓలు,విత్తన కంపెనీ ప్రతినిధులు,డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాలలను అభివృద్ధి చేయాలని వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఉర్దూ మీడియం పాఠశాలల్లో అభివృద్ధి చేయాలని కోరుతూ చైర్మన్ ఒబెదుల కొత్వాల్ కు ఆయన నివాసంలో ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఉర్దూ మీడియం పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థులకు డిజిటల్ బోర్డులను అందించాలని, మసీదులలో లైబ్రరీలను ఏర్పాటు చేయాలని, పుస్తక సౌకర్యం కల్పించాలని చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా, కార్యదర్శి ముహమ్మద్ యాకూబ్, షేక్ మహమూద్, మహబూబ్ అలీ జవాద్ పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు చేసిన ఎస్సై కురుమయ్య




**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో ని పెద్దకడుమూర్ గ్రామంలోతేదీ 03/06/2025 మంగళవారం రోజు రాత్రి సమయంలో నర్వ పోలీస్ సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు పెద్దకడుమూరు గ్రామంలో ఎరుకలి నరసింహ ఇంట్లో తనిఖీ చేయగా ప్రభుత్వం పేదలకు సరఫరా చేసే రేషన్ బియ్యం లబ్ధిదారుల నుంచి సేకరించి 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను అక్రమంగా తన ఇంట్లో నిల్వ ఉంచుకోవడం జరిగింది. తర్వాత సదరు పంచనామా నిర్వహించి బియ్యం ను సీజ్ చేసి నరసింహపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపడతామని ఎస్సై కుర్మయ్య తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పేదలకు సరఫరా చేసి రేషన్ బియ్యం ను లబ్ధిదారుల నుంచి సేకరించిన మరియు రవాణా చేసిన కేసులు నమోదు జరుగుతాయని నర్వ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ కురుమయ్య తెలపడం జరుగుతుంది.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడుమాల్ లోని రైతు వేదిక భవనంలో నేడు గురువారం నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు షేక్ సర్ఫరాజ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో కందూర్ రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో, శ్రీహరి అన్న సేవా సమితి అధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనంతరం యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ మెరుగైన వైద్యుల చేత రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడంతో పాటు కంటిలోని (శుక్లాలు ) పొరలు ఏర్పడి వారికి ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే రోగులు తమ గుర్తింపు ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు తమ వెంట తీసుకురావాలని ఆయన తెలిపారు.

## స్వయం ఉపాధి కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వయం ఉపాధి కోర్సులకు (3 నెలలు) అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు పర్యవేక్షకులు గుండా మనోహర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో మహిళలకు వివిధ స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ తరగతులను సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా సెంటర్ లో పదవతరగతి పాస్ లేదా ఫేయిల్ ఆయన అభ్యర్థులకు ఉచితంగా కంప్యూటర్ (ఎంఎస్ ఆఫీస్) , ఫ్యాషన్ డిజైనింగ్ మరియు గార్మెంట్ తయారీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్సులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 15 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, వివరాలకు 9440410459, 9441565895 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## గోరక్ష చట్టాల అమలు కోసం రేపు రాష్ట్రవ్యాప్త నిరసన - వి హెచ్ పి ప్రచార ప్రముఖ్ పగడకుల బాలస్వామి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న హిందూ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిస్తోంది. ముఖ్యంగా బక్రీద్ సందర్భంగా విచ్చలవిడిగా గోవులను హత్య చేసేందుకు తరలిస్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం సరైన రీతిలో స్పందించడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఈ మేరకు ఈనెల ఐదవ తేదీన, రేపు ,గురువారం రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తోంది. అన్ని జిల్లా కేంద్రాలలో శాంతియుత నిరసన కార్యక్రమాలు నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ఆయా జిల్లా కలెక్టర్లకు అందించేందుకు ప్రణాళిక రూపొందించింది. ఈ మేరకు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నరసింహమూర్తి బుధవారం సాయంత్రం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.

## విద్యశ్రీని శాలువతో సత్కరించిన రాజ్ కుమార్ రెడ్డి రోయింగ్ అండర్-15 జాతీయ బంగారు పథకం సాధించిన విద్యశ్రీ...



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైన ఉందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. పట్టణానికి ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు సీతారాములు, నీలమ్మ కుమార్తె విద్యశ్రీ మే 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు హైదరాబాదులో జరిగిన రోయింగ్ అండర్-15 విభాగంలో జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించారు. విషయాన్ని తెలుసుకొని ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి బంగారు పతకం సాధించిన విద్యార్థిని విద్యశ్రీని శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అబ్బాయిలంటే తామేమి తక్కువ కాదనే రీతిలో విద్యార్థినులు సైతం చదువుతో పాటు క్రీడారంగంలో రాణిస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు నీలమ్మ, సీతారాములు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, నర్సింహనాయుడు, హన్మంతు ముదిరాజ్, వై.సంతోష్, శివరాజ్, ఎం.సంతోష్, శ్రీనివాస్, కృష్ణ, రాఘవేందర్ గౌడ్, అశోక్, నందుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయులు మృతుని కుటుంబానికి లక్ష రూపాయిలు అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్ :** మనుషుల్లో మానవత్వం బతికే ఉందని చెప్పడానికి భూత్పూర్ పాఠశాల ఉపాధ్యాయుల ను ఉదహరించవచ్చు. భూత్పూర్ ప్రాథమిక పాఠశాలలో వంట కార్మికునిగా పనిచేస్తున్న అనుప చంద్రశేఖర్ గత నెల 23న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గతనెల 28న మరణించాడు. ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం భూత్పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దస్తయ్య,ఉపాధ్యాయులు యాదయ్య, పద్మమ్మ పద్మావతి,సాయి,రమాదేవి నీరజ,నాగజ్యోతి అటెండర్ జ్ఞానేశ్వర్లు కలిసి రూ. 50000 సహాయంగా అందించారు. భూత్పూర్ మండల పిఆర్టియుటీఎస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ ఆ సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోప్పోలు యాదయ్య చొరవ తీసుకొని ఆ సంఘ నాయకులు కృష్ణ సురేష్ రెడ్డి సాయిరాం గౌడ్ నరేందర్ దస్తయ్య సహకారంతో మండలంలోని మరి కొంత మంది ఉపాధ్యాయుల నుంచి డబ్బులు విరాళంగా సేకరించి మరో 50,000 మృతుని కుటుంబానికి అందించారు. టిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, గౌరవాధ్యక్షులు బుచ్చారెడ్డిల చేతుల మీదుగా మృతుని భార్య అమృతమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సురేష్ రెడ్డి సాయిరాం గౌడ్ నరేందర్ ఆ కుటుంబానికి ఇంకా ఏ సహాయం అయినా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## జిల్లా హెల్త్ కన్వీనర్ గా గంధం దినేష్... ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు...



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ జిల్లా హెల్త్ కన్వీనర్ గా గంధం దినేష్ ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం కొత్తకోట లో జరిగిన ప్రెస్ క్లబ్ కమిటీ సమావేశంలో జిల్లా హెల్త్ కన్వీనర్ గా గంధం దినేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ....గత ఐదేళ్లుగా జిల్లాలోని జర్నలిస్టులకు వైద్యపరమైనటువంటి సేవలు అందించిన దినేష్ ను హెల్త్ కన్వీనర్ గా నియమించడం సముచితమన్నారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టు కుటుంబాలకు వైద్య పరమైనటువంటి సేవలు అందిస్తూ అందరికీ తోడుగా నిలవాలని ఆకాంక్షించారు. జర్నలిస్టు హెల్త్ కన్వీనర్ గా యూనియన్లకు సంబంధం లేకుండా ఎన్నుకోవడం జరిగిందని, హెల్త్ కన్వీనర్ గా జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు తలవంతు కృషి చేయాలని సూచించారు. తనపై ఉన్న నమ్మకంతో తనను ఎందుకని నియమించినందుకు దినేష్ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకాన్ని వ చేయకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కమిటీ సభ్యులు బొలేమోని రమేష్, కొండన్న యాదవ్, బొడ్డుపల్లి లక్ష్మణ్, రాములు, రవి కుమార్, మహమ్మద్ ఖలీల్, యాదిరెడ్డి, రవి, శ్రీనాథ్, తిరుపతి, మల్లికార్జున్, గోపాలకృష్ణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ పోటీ విజేతలకు ప్రశంస పత్రాలు అందించిన బి.గోపాలం




**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ సైకిల్ దినోత్సవం జూన్ 3 పురస్కరించుకొని, తెలంగాణ సైకిలింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జూన్ 1న, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో బాల బాలికలకు జిల్లాస్థాయి సైకిల్ పోటీలను సొంత ఖర్చులతో నిర్వహించగా, ఈ పోటీలలో 150 మంది బాల బాలికలు పాల్గొని విజేతలుగా, 12 సంవత్సరాలలోపు వారందరికీ మెడల్స్ ,ప్రశంసా పత్రములు జిల్లా కార్యదర్శి బి.గోపాలం అందజేశారు. అనిరుద్, అజయ్ ,సాత్విక్ రామ్ ,రమేష్, వెంకటేష్, ప్రశాంత్ ,రాకేష్ ఈనెల 10, 11 న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరుగు సైక్లింగ్ అకాడమీకి జరుగు రాష్ట్ర స్థాయి ఎంపికలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన మిగతా బాల బాలికలు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి సైకిలింగ్ పోటీలలో, కే లో ఇండియా పోటీలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా, రాష్ట్ర స్థాయి సైకిల్ క్రీడాకారులను, పిఈటిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు ఎస్. రమేష్ కుమార్, విష్ణువర్ధన్, అమ్రేష్, మీనా కుమారి, దామోదర్ ,జయమ్మ, 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## మృతుడు రామాంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల మండల పరిధిలోని శెట్టి ఆత్మకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత. మృతదేహాన్నికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, సద్దనోముపల్లి గోపాల్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సుంకన్న,బాల ఆంజనేయులు, రాజు,శీలన్న,పోస్ట్ వెంకట్రాములు, కూర ఆంజనేయులు,రాజు, తిమ్మప్ప,రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రారంభానికి నోచుకోని షాది ఖానా భవనం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రభుత్వ భవనాలు కొన్ని నిరుపయోగాను కొన్ని ప్రారంభానికి నోచుకోవడం లేదు ని ఆ కోవకు చెందినదే గోపాలపేట మండల కేంద్రంలోని కొత్తగా నిర్మించిన షాదీఖానా భవనం అంగు ఆర్భాటంతో 2018 సంవత్సరంలో అప్పటి వ రా జీ ఉపముఖ్యమంత్రి ఎండి మహమ్మద్ అలీ అప్పట్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు గా ఉన్న నిరంజన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు మైనార్టీ వెల్ఫేర్ ఫండ్ ద్వారా దాదాపు 25 లక్షల రూపాయల అంచనాతో శంకుస్థాపన చేశారు నిధులు అప్పట్లో మంజూరు కావడంతో భవాని నిర్మాణం చేపట్టారు దాదాపు 80% భవనం పూర్తి అయింది భవనం నిర్మాణం చేపట్టి దాదాపు ఆరు సంవత్సరాలు పూర్తవుతుంది అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోవడం లేదని ముస్లిం పెద్దలు చెబుతారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో నిరంజన్ రెడ్డి మంత్రి గా ఉన్నప్పుడు ముస్లింల పెద్దలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు అయితే ప్రస్తుత ప్రభుత్వం మిగిలిపోయిన షాది ఖానా భవనాన్ని పూర్తిచేసి ప్రారంభించాలని ముస్లింలు కోరుతున్నారు భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన శిలాఫలకం నీ కింద పడేశారు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు

## మనల్ని ఎవరు ఆపేది?

### - నేరుగా ప్రభుత్వ కార్యాలయంలో బైక్

### - పట్టించుకోని అధికారులు



**మల్దకల్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లోపల బుధవారం పైన్ బైక్ ఆపారు. ఈబైక్ గురించి అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరి స్తున్నారు. సామాన్యుడికో న్యాయం, అధికారులకో న్యాయం, అని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు. కార్యాలయంలో బైకు ఆపిన వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### - తహసిల్దార్ బాకారం శ్రీనివాస్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం-2025ను తీసుకువచ్చిందని, మండల తహసిల్దార్ బాకారం శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని కారూర్ గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుకు హాజరైన సందర్భంగా మాట్లాడుతూ,మండల పరిధిలోని ప్రతి రెవిన్యూ గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తామని,రైతులు తమ భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఈ సదస్సులో దరఖాస్తు చేసుకున్న వారికి వారి సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.కారూర్ లో5,ఇప్పటూర్ లో11దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్ సువర్ణ, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్నిరంగాలలో రాణించాలి - డిఈఓ ప్రవీణ్ కుమార్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ ఏనుగొండలో ఉపాధ్యాయనిలకు నిర్వహిస్తున్న రెండవ రోజు శిక్షణ కార్యక్రమంనకు బుధవారం డీఈఓ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ,దేశ భవిష్యత్ ను నిర్ణయించే స్థాయికి ఆడపిల్లలు ఎదగాలని అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కానీ దురదృష్టవశాస్తు కొంత మంది అసాంగిక కార్యకలాపాలకు ఉపయోగిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. పాఠశాలల్లో చదువుతో పాటు మానవతా విలువలు కూడా నేర్పించాలని, మైనర్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, శరీర పెరుగుదల మార్పులు, దాని పర్యావసనాల గురించి వివరించాలి.పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ కండక్ట్ చేసినప్పుడు పర్సనల్ విషయాలను చర్చించాలి.అలాగే బాల్య వివాహలను నిరోదించాలి, లైంగిక దాడి బాధితులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వివరించాలన్నారు.సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా వ్యాప్తి చెందుతున్న ఒక నేరపూరిత చర్య. మొబైల్ అనేది నిత్య జీవితం లో భాగం అయింది. దీన్ని వాడడం ద్వారా వచ్చే నష్టాలను వివరించాలి. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నిజమైన వార్తలను వారికి వివరించి దానినుండి బయటపడేలాగా మోటివేషన్ చేయాలి అన్నారు. పిల్లలు ఏదైనా ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098, 100, 181, 1930 లాంటి టోల్ ఫ్రీ నంబర్స్ ను ఊయోగించాలి అని సూచించారు. ప్రజ్వల సంస్థనుండి వచ్చిన రిసోర్స్ పర్సన్స్ చట్టాలపై అవగాహనా కల్పించారు. భారతీయ న్యాయ సంహిత, ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రీవెన్షన్ యాక్ట్, %ూశీఎంశీ%- ప్రీవెన్షన్ అఫ్ చిల్డ్రన్స్ ఫ్రమ్ సెక్సువల్ ఆఫన్స్ యాక్ట్, జేజే - జూవినల్ జస్టిస్ యాక్ట్, ల గురించి వివరించారు. ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అదారిత అక్రమ రవాణా గురించి లఘు చిత్రాల ద్వారా, పవర్ పాయింట్ ప్రేసంటేషన్, గ్రూప్ డిస్కషన్ ద్వారా వివరించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ఎ ఎం ఓ శ్రీనివాస్,అరుణ కుమారి ప్రజ్వల స్టేట్ కోఆర్డినేటర్ మల్లేష్ ,అసిస్టెంట్ కోఆర్డినేటర్ మిథాలీ రాజ్, మహబూబ్నగర్ జిల్లానుండి కేజీబీవీ, మోడల్ స్కూల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు పోతే సహించేది లేదు

### - శ్రేయాన్స్ మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడితే సహించేది లేదని కరెంట్ షాక్ తో చిన్నారి బాలుడు శ్రేయాన్ మరణించడం తనని తీవ్రంగా కలచి వేసిందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఓ ప్రకటన లో పేర్కొన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని సరస్వతి నగర్ కాలనీలో రోడ్డు పై ఉన్న ట్రైన్స్ ఫార్మర్ సమీపంలో ఎర్త్ తగిలి బాలుడు మరణించిన సంఘటన పై ఆయన తీవ్రంగా స్పందించారు. వీధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బాలుడి మృతికి కారకులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయని వాటి కారణంగా ప్రజల ప్రాణాలకు ఆపద వాటిల్లకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులదేనని స్పష్టం చేసారు. ప్రత్యేకించి వానా కాలంలో విద్యుత్ ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అన్ని ప్రాంతాల్లోనూ రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రక్షణ లేని ట్రాన్స్ఫర్మర్ల వద్ద ప్రమాదాలు జరగడంతో పాటుగా గాలి వానలకు విద్యుత్ వైర్లు తెగిపడటం వల్ల కూడా ప్రాణాలు పోయే ప్రమాదాలు సంభవిస్తాయని ఆందోళన వ్యక్తం చేసారు. అందుకే అధికారులు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాతంతాలను గుర్తించి, వాటిని నివారించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని సూచించారు. దీని కోసం అవసరమైతే అదనపు నిధులను ప్రభుత్వం నుంచి తీసుకురావడానికి తాను కృషి చేస్తానన్నారు. అయితే ఇటీవల జడ్చర్లలో జరిగిన విద్యుత్ ప్రమాదాల్లో అధికార సిబ్బంది నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు వస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ అధికారుల తప్పిదాలు, నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడితే తాను సహించేది లేదని, అందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. శ్రేయాన్స్ తండ్రి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొక్కా రాఘవేందర్ ను ఎమ్మెల్యే ఫోన్ లో పరామర్శించారు. బంగారు భవిస్యత్తు కలిగిన బాలుడి జీవితం ఇలా అర్థాంతరంగా ముగిసిపోవడం ఎంతో బాధాకరమని చెప్పారు. ఆ చిన్నారి మృతితో ఆ కుటుంబానికి ఏర్పడిన లోటు ఎవరూ పూడ్చలేనిదన్నారు. అయినా ఈ ఆపద సమయంలో ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తల్లి శశికళారెడ్డి శ్రేయాన్స్ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. బొక్కా రాఘవేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## వెంకటాపూర్ భూభారతి రెవెన్యూ సదస్సుకు హాజరైన అదనపు కలెక్టర్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ రెవెన్యూ సదస్సులకు వనపర్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు హాజరు కావడంజరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సును ప్రతి ఒక్క రైతు సద్వినియోగపరచుకొని వారి యొక్క సమస్యలను దరఖాస్తు రూపంలో మండల రెవెన్యూ అధికారికి అందించాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ చేయాలని ఎమ్మార్వో ఆర్ రాజుకి సూచించారు. ఈ రోజు వెంకటాపూర్ గ్రామంలో మొత్తం20 దరఖాస్తులు రావడం జరిగింది అని ఎమ్మార్వో తెలియజేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్,

ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,

ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757

6305740350